RNI No. APTEL/2003/12253

# భావవీణ

తెలుగు సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Telugu Literary, Culture & Language Study

Vol : 16 Issue No. 9(1) Monthly September 2019 ISSN No. : 2456-4702 Rs. : 15/-

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Approved Journal
No. 42500



## డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు



# BHAVA VEENA (భావ వీణ)

**Journal of Telugu Literary, Culture & Language Study**

(తెలుగు సాహిత్య, సాంస్కృతిక, భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

**Vol. 16 - Issue. 9(1) - September 2019 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-**

## EDITORIAL BOARD

*Chief Editor*
**PITTA SANTHI**
***M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),(Ph.D).,***
**C/o. Dr. Busi Venkataswamy**
Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

## ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
HOD & Research Guide, Dept. of Telugu
PAS College, Pedanandipadu.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Ponnama Reddy Kumari Neeraja** M.A., Ph.D.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Puttur, Chittor Dist.

## ASSOCIATE EDITORS

1. **Dr.N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Dr.V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.
6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Asst. Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr.D.ESWARA RAO,** M.A.,
Associate Professor, Dept.of English,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr.P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

14. **Dr.K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu, C.R. Reddy College,
West Godavari District. A.P.

15. **Dr. G. Swarnalatha,** M.A., PhD.
Asst. Proffesor, Dept. of Telugu,
Govt. Women's College (A), Guntur.

16. **Dr. V. Naga Rajyalakshmi,** M.A., PhD.
Rt Principal,Govt .Degree College,
Chebrole , Guntur, A.P.

17. **Dr. Guntupalli Gowri,** M.A., PhD.
Dept. of Telugu,
Govt. College for Women, Guntur - 522 002.

18. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
S.S.N. College, Narasaraopet - 522 601.

19. **Dr. K. Pushpamma,** M.A., PhD.
HOD, Dept. of Telugu,
SVRM College,
Nagaram - 522 035.

20. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Andhra University, Visakhapathan.

21. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

22. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, CIIL, Mysore.

23. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

24. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

25. **Dr. M. Prasad,** M.A., M.A.(San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

26. **Dr. V. Triveni**
Head & Assistant Professor,
Dept. of Telugu Studies,
Telangana University, Dichpally, Nizamabad.

27. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

**LEGALADVISER**

**Dr. A. GURAVAIAH**, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

BHAVAVEENA
Vol. 16, Issue. 9(1), September - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్

భారతదేశపు మొట్టమొదటి ఉప రాష్ట్రపతి మరియు రెండవ రాష్ట్రపతి అయిన డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ భారతీయ తాత్విక చింతనలో పాశ్చాత్య తత్త్వాన్ని ప్రవేశపెట్టిన గొప్ప తత్వవేత్త. ఉపాధ్యాయ వృత్తికి ఆయన తెచ్చిన గుర్తింపు, గౌరవమునకు గాను ప్రతి సంవత్సరం ఆయన పుట్టిన రోజైన సెప్టెంబర్ 5ను ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారు.

చాలా పేద కుటుంబంలో జన్మించిన రాధాకృష్ణన్ ఉపకార వేతనాలతోనే విద్యాభ్యాసాన్ని పూర్తిచేశారు. మద్రాస్ క్రిస్టియన్ కళాశాలలో తత్త్వశాస్త్రంలో ఎమ్.ఏ పూర్తిచేసిన తర్వాత 20 ఏళ్ళ వయస్సులోనే మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో బోధకుడిగా చేరారు. ఆయన పాఠం చెప్పే తీరు విద్యార్థుల్లో ఎంతో ఆసక్తి కలిగించేది. రాధాకృష్ణన్ రోజులో 12 గంటల పాటు పుస్తకాలు చదవడం, ఎన్నో విలువైన వ్యాసాలు, పరిశోధన పత్రాలు రాయడం చేస్తుండేవారు. మైసూర్, కోల్‌కతా విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్‌గా, ఆంధ్రా, బెనారస్ విశ్వ విద్యాలయాల్లో ఉపకులపతిగా, రష్యాలో భారత రాయబారిగా కూడా పనిచేశారు.

ఆయన రాసిన 'ఇండియన్ ఫిలాసఫీ' పుస్తకం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. 1952లో భారత మొదటి ఉపరాష్ట్రపతిగా, 1962లో భారత రెండో రాష్ట్రపతిగా అత్యున్నత పదవులు చేపట్టారు. రాష్ట్రపతిగా ఉన్నప్పుడు ఏనాడూ ఆయన ఆడంబరాలకు పోకుండా వచ్చే వేతనంలో 25 శాతం తీసుకొని మిగతాది ప్రధానమంత్రి సహాయ నిధికి తిరిగిచ్చేవారు.

బ్రిటీష్ పాలనాకాలంలోనే 1931లో బ్రిటీష్ ప్రభుత్వం వారిచ్చే ప్రతిష్ఠాత్మక 'సర్' బిరుదు ఈయనను వరించింది. 1954లో మానవ సమాజానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా భారతదేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'భారతరత్న' బిరుదును కూడా పొందారు. అంతేగాక ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయమయిన ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జి మొదలగువాటి నుండి వందకు పైగా గౌరవ పురస్కారాల్ని మరియు డాక్టరేటుల్ని సంపాదించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం సర్వేపల్లి వారి సంస్మరణార్థం రాధాకృష్ణన్ చెవినింగ్ స్కాలర్‌షిప్‌ను ప్రకటించింది.

రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పుడు విద్యార్థులకు శ్రద్ధగా బోధించడమే కాదు, వారిపై ప్రేమాభిమానాలు చూపేవారు. ఆయన మైసూరు నుంచి కలకత్తాకు ప్రొఫెసర్‌గా వెళ్ళేటప్పుడు గుర్రపు బండిని పూలతో అలంకరించి తమ గురువును కూర్చోబెట్టి రైల్వేస్టేషన్ వరకు విద్యార్థులే లాక్కుంటూ వెళ్ళారట. రాష్ట్రపతిగా ఉన్నప్పుడు ఆయన శిష్యులు, అభిమానులు పుట్టినరోజును ఘనంగా చేస్తామని కోరగా, దానికి బదులుగా ఆ రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా చేయాలని ఆయన కోరారట. ఆ రోజు నుంచే రాధాకృష్ణన్ గారి జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది.

- సంపాదకవర్గం

BHAVAVEENA
Vol. 16, Issue. 9(1), September - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253


# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | కొలకలూరి ఇనాక్ 'రంధి' నవలలోని సామాజికత | - డా॥ చిలకా అనిత | 6 |
| 2. | తెలంగాణ సంస్కృతి - వివిధ కళారూపాలు | - డా. చవ్వా వెంకటరెడ్డి | 9 |
| 3. | రచయిత్రుల కొత్త కథలు | - మాధవి బొల్లు | 13 |
| 4. | ప్రాచీన తెలుగు సాహిత్యం - పునర్మూల్యాంకనం | - డా॥ యస్. చిన్నరెడ్డయ్య | 16 |
| 5. | గబ్బిలంలో జాషువా వర్ణించిన పంచముని దుస్థితి | - డా.కొత్తిరెడ్డి మల్లారెడ్డి | 20 |
| 6. | భక్తి - సంఘ సంస్కరణవాదిగా శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ | - డా.అజ్మీరా సిల్మానాయక్ | 23 |
| 7. | వైజయంతీ విలాసం - తులసీవనం వసంత గ్రీష్మ ఋతు వర్ణనలు | - డి. నాగరత్నమ్మ | 28 |
| 8. | గిరిజన కథాసాహిత్యం - ప్రకృతి వైపరీత్యాలు | - డా॥. నూనావత్ రాంబాబు | 33 |
| 9. | కడప జిల్లా జానపద కథలు- సాంఘిక అంశాలు | - ఉమ్మడి రవింద్రారెడ్డి & జి. పార్వతి | 38 |
| 10. | ఆంధ్ర మహాభాగవత అవతారిక - విశేషాంశాలు | - డా॥. ఎ. బాలకృష్ణ | 42 |
| 11. | స్త్రీల రామాయణపు పాటల్లో మంథర | - డా॥ జి. నళిని | 45 |
| 12. | అమెరికా తెలుగు కథలు - కుటుంబ సంబంధాలు | - డా. పలివెల చిరంజీవిరావు | 48 |
| 13. | తెలుగు సాహిత్యం - గిరిజన స్త్రీ | - డా.జరుపుల రమేష్ | 53 |
| 14. | సుగాత్రీ శాలినుల కథ - పాత్రల స్వభావం | - మెరుపుటాల సతీష్ కుమార్ | 61 |
| 15. | 'నగ్నముని' రచయిత రాయని నాటకం-కవితానుశీలన | - డాక్టర్ కె.లక్ష్మణ | 67 |
| 16. | సి.నారాయణరెడ్డి సాహిత్యం - సామాజిక దృక్పథం | - డా॥. జి.కిషన్ ప్రసాద్ | 72 |
| 17. | హైదరాబాద్ స్వాతంత్ర్యోద్యమంలో చైతన్యోద్యమాలు | - జి. ఎన్. సుదర్శన్ | 79 |
| 18. | 'చిత్తూరు కథ' - సామాజిక స్పృహ | - పూండ్ల వేంకటేశ్వరరావు | 83 |
| 19. | భవభూతి మాలతీ మాధవం - నాటక కళ | - డా॥ దోనేపూడి రామాంజనేయ శర్మ | 88 |
| 20. | ఓబుళ నారాయణరెడ్డి 'శాంతి చక్రవర్తి' - సింహావలోకనం | - డా॥ పి. విజయకుమార్ | 93 |
| 21. | సీమ కరువు, ఫ్యాక్షన్ కథలు - సామాజిక జీవితం | - కె. గీత & డా॥ భూక్య తిరుపతి | 100 |
| 22. | జాషువా సాలీడు, గిజిగాడు | - డాక్టర్ ఎం.మునిరత్నం | 105 |
| 23. | మల్లెమాల 'నిత్యసత్యాలు' - సామాజిక దృక్పథం | - డా॥. సిహెచ్. శ్యామల కుమార్ | 110 |
| 24. | 'ఆశావాది' వారి 'అంతరంగ తరంగాలు' : అంతర్వీక్షణం | - బి. వి. ఎస్. గౌతమ | 117 |
| 25. | ధిక్కార భాస్వరం 'అవుటాఫ్ కవరేజ్ ఏరియా' | - డా॥ వెల్దండి శ్రీధర్ | 120 |
| 26. | Code Mixing and Code Switching by the Youth in Andhra Pradesh Universities : A Study | - Dalavayee Loknadham | 122 |
| 27. | Telugu Students of Upper Primary and High School classes : Conversational Analysis : An Introductory Sketch | - B. Suresh Naick | 124 |

BHAVAVEENA
Vol. 16, Issue. 9(1), September - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# తెలుగు సాహిత్యం - గిరిజన స్త్రీ

-డా.జరుపుల రమేష్, తెలుగు శాఖాధిపతి, ఎస్.ఆర్. & బి.జి.యన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి), ఖమ్మం.

అస్తిత్వ ఉద్యమ సాహిత్యంలో భాగంగా గిరిజన సాహిత్యం కూడా ముందుకు వచ్చింది. ఈ సాహిత్యాన్ని రెండు రకాలుగా అర్థంచేసుకోవాలి. గిరిజనేతరులు, గిరిజనులు రాసిన సాహిత్యంగా దీన్ని అర్థం చేసుకోవాలి. నిజానికి నిజమైన అస్తిత్వం ఆ జాతి రచయితలే జీవితలోతుని విశ్లేషిస్తూ వివిధ ప్రక్రియలు వెలువరించాలి. కాని తెలుగులో ఆ పరిస్థితి కనపడుట లేదు. గిరిజనుల్లో నిరక్షరాస్యత ఎక్కువగా ఉండటం వల్ల గిరిజనులే తమ సాహిత్యాన్ని రాసుకోలేక పోతున్నారు. ఈ స్థితిలో చదువుకుంటున్న తొలితరం గిరిజనులు తమ పరిశోధనలు తమ జాతికి చెందిన సాహిత్యాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలనే వాధనను ఈ పత్రంలో వివరించే ప్రయత్నం చేశాను. గిరిజనేతరులు రాసిన లిఖిత సాహిత్యాన్ని కూడా గమనిస్తునే అది గిరిజనుల సంస్కృతిక చైతన్యానికి సహకరిస్తుందో ఆటకమవుతుందో గుర్తింస్తూ దాన్నిఆవాగహన చేసుకోవాలనే విశ్లేషణ ఈ పత్రంలో కనిపిస్తుంది.దీనిలో భాగంగా ఇప్పటి వరకు వచ్చిన గిరిజన నవల సాహిత్యాన్ని వివరిస్తూ, అందులో స్త్రీ జీవితాన్ని సమీక్షించడం దీనిలో ప్రధానంగా కనిపిస్తుంది.

## పరిచయం :

ప్రపంచమంతా ఒకప్పుడు నీటితో నిండిన మహా సముద్రం. చుట్టునీరుండి మధ్యలో భూమి ఉండేదని శాస్త్రవేత్తలు నిర్థారించారు. దీనినే పెంజీయా అని అంటారు. ఇప్పుడున్న ఖండాలన్నీ ఒకప్పుడు ఒకేదగ్గరుండి కొన్ని రోజుల తర్వాత చలించడం ప్రారంభించాయి. అలా చలిస్తూనే ఉన్నాయనేది సైన్స్ సిద్ధాంతం. ఆ క్రమంలో తొట్టతొలిగా మానవుడు ఆవిర్భావించలేదు. ప్లాజిలెట్టా అనే జీవి ఆవిర్భావించింది. అలా క్రమ క్రమంగా ఒక్కొక్క జీవి, ఆ తర్వాత సినోజోయిక్ కాలంలో మానవుడు ఆవిర్భావించాడని వివిధ శాస్త్రజ్ఞులు పరిశోధనలు తెలుపుతున్నాయి. ప్రకృతిలో ప్రతి జీవిరాశి తోడును కోరుకుంటుంది. తోడు లేకపోతే ఆ జీవి బతకడం చాలా కష్టం. అందుకే కాబోలు సృష్టిధర్మంగా ఆడమగ అనే రెండు వర్గాలు సృష్టించబడ్డాయి.''కానీ పుట్టుకతో వచ్చిన ఈ ఆకారాలకి మనలో ఏర్పడిన అర్థాలు సమాజం ఇస్తుందని, ఆ అర్థాలవల్లే ఆడతనం,మగతనం ఏర్పడతాయని మనం గుర్తించవలసిన అవసరంఉంద''ని (జయప్రభ. భావ కవిత్వంలో స్త్రీ.1988. పుట : 01) జయప్రభ అన్నారు.

సాహిత్యమంటేనే ధర్మాన్ని చూపించడం, దౌష్ట్యన్ని వ్యతిరేకించడం. అందుకే సాహిత్యం సమాజంలో ఉండే మంచి చేడులకు విలువకడుతు, వాటికి పరిష్కార మార్గాలను చూపిస్తుంది. నేటికి ప్రపంచమంతా సాహిత్యంపై, సాహిత్య సిద్ధాంతాల పై సమీక్షించుకుంటూ ముందుకు నడుస్తుంది. అదే ఏ రూపంలోనైనా కావచ్చు. అందుకే సామాజంలో భాగంగా ఉన్న వ్యవస్థచేసే పనుల వల్ల వివిధ ఉద్యమాలు తలేత్తుకురావడమనేది సహజం. సాహిత్యంలో కూడా అలాంటి ధోరణిలతో అనేక ఉద్యమాలు రావడం జరిగింది.

తెలుగు సాహిత్యంలో స్త్రీవాద ఉద్యమం ఇరవై శతాబ్దంలో వచ్చింది. అప్పటి నుండి స్త్రీవాదానికి బీజాలు పడ్డాయి? అంటే అంతకుముందు నుండే ఉందని చెప్పవచ్చు. తెలుగులో ఈ వాదం ప్రశ్చాత్య ప్రభావంతో వచ్చిందన్నది నిర్వివాదం.తెలుగులో నన్నయ నుండి మొదలుపెడితే నేటి వరకు స్త్రీల చిత్రణ ఏదో ఒక రకంగా చిత్రింపబడుతునే ఉంది. సాహిత్యం కంటే ముందు ఉన్న పురాణాలు,వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు మొదలైన అన్ని ప్రక్రియల్లో స్త్రీకి సముచితమైన స్థానాన్ని ఇచ్చాయి. కొన్ని సందర్భాల్లో స్త్రీ విస్మయానికి గురైంది. కాలక్రమంలో స్త్రీకి స్థానం తగ్గుతూ వచ్చింది.

సాహిత్యంలో గిరిజన స్త్రీల ప్రస్తవన ప్రాచీనకాలం నుండి చూస్తే, భారతంలో 'హిడింబి' పాత్ర, రామాయణంలో 'శబరి' మొదలైన గిరిజన స్త్రీల పాత్రలు కనిపిస్తుంటాయి. అంతేకాకుండా ఇంకా చిత్రింపబడిన పాత్రలేన్నో ఉన్నాయి. మధ్యయుగ దేశంలో గిరిజన స్త్రీలు రాజ్యాన్ని నడిపిన దాకాలు ఉన్నాయి. అలాంటి గిరిజన స్త్రీలు ఆధునిక కాలంలో వచ్చేసరికి ఎటువంటి చట్రంలో మునిగిపోయారని పరిశీలిస్తే కొన్ని వాస్తవాలు తెలిసి వస్తున్నాయి.

ఆధునిక కాలంలో భాగమైనా నవల సాహిత్యంలో స్త్రీ చిత్రణకు బలమైనా పునాది ఉంది. పాశ్చాత్య ప్రభావంతో వచ్చిన నవల సాహిత్యంలో గిరిజన నవలలు చాలా తక్కువ. అందులో గిరిజనులు రాసినా నవలలు ఇప్పటి వరకు రాలేదు అన్నది స్పష్టం. రాసినా రచయితులందరు గిరిజనేతరులు. అలాంటి క్రమంలో వచ్చిన కొన్ని నవలలు గిరిజన స్త్రీల జీవిన విధానాన్ని చిత్రిస్తూ వెలువడ్డాయి. అందులో 'సాధన' రాసిన 'రాగో' నవలను పరిశీలించడం ఈ వ్యాసం ఉద్దేశం.

## గిరిజన సాహిత్యం - నవల :

తెలుగు సాహిత్యంలో నవల ప్రక్రియ అనేది 1872 సంవత్సరం నుండి ప్రారంభమైంది. మొట్టమొదటి నవలగా భావించుకుంటున్న నరహరి గోపాలకృష్ణమ్మ సెట్టి రాసిన 'శ్రీరంగరాజు చరిత్ర' నవలతోనే గిరిజన స్త్రీ చిత్రణ ప్రారంభమైంది. ఈ నవలలో సోనాబాయి లంబాడీ కన్యాని, అంతఅందమైనా స్త్రీ ఈ కులంలో పుట్టడమంటే నమ్మశక్యంగా లేదని, లంబాడీల ఆచారాలు, వేషదారాలు సోనాబాయి పాత్ర ద్వారా చిత్రించారు. కానీ నవల చివరికి వచ్చేసరికి ఆమె రాజకన్యని తెలుస్తోంది. ఆ తరువాత వచ్చిన 'కొమురం భీము' అడవి' ఊరు 'సరిహద్దు' మొదలైన నవలల్లో స్త్రీ గురించినా, స్త్రీ జీవితం ప్రస్తవన దొరకదు. పులుగు శ్రీనివాస్ 'అడవి తల్లి' అరుణ 'ఎల్లి' సాధన 'రాగో' అట్టాడ అప్పల్నాయుడు 'పునరావాసం' నవలల్లో గిరిజన స్త్రీ గురించినా చిత్రణ కనిపిస్తుంది. ఇందులో అరుణ రాసిన ఎల్లి నవల ఎరుకుల కులంలో పాటించబడుతున్న బాల్యవివాహాలను, ఆ వ్యవస్థలో ఉండే దుర్భర కోణాన్ని ఈ నవల ద్వారా అందిచింది. అట్టాడ అప్పల్నాయుడు పునరావాసంలో గిరిజనులు వెనకబడానికి అనేక కారణాలు ఉన్నాయి. అందులో ప్రధానంగా ఆర్థిక విధానం మొదటిదైతే, నిరక్షరాస్యత రెండవది అని చెప్పవచ్చు. అలాంటి పరిస్థితులో గిరిజన స్త్రీ చదువుకుంటే చివరికి ఎదురైయే పరిస్థితిని, గిరిజన స్త్రీలను మానసికంగా అధికారులు పెట్టే బాధలను ఈ నవల కూలంకషంగా తెలిపింది. పులుగు శ్రీనివాస్ రాసిన అడవి తల్లి నవలలో గిరిజన స్త్రీ యొక్క ఆకలికేకల ఆర్ద్రత కనిపిస్తుంది.నైజాం నవాబులతో పోరాడిన కొమురం భీము సతిమణి మరణానికి కారణం ఏమిటి? అక్కడ గిరిజన జీవితాలు ఏ విధంగా ఉన్నయో చూడాలనే లక్ష్యంతో రచయితే ప్రధాన పాత్రగా ఈ నవలలో కనిపిస్తాడు. ఇలా ఇప్పటివరకు వచ్చినా గిరిజన నవలల్లో స్త్రీని చిత్రించినా నవలలు కొన్ని మాత్రమే. సాధన రాసిన 'రాగో' నవలలు పరిశీలిస్తే గోండు స్త్రీ వాస్తవిక జీవితం ఏమిటన్నది అర్థమవుతుంది. అందువల్ల ఈ నవలను ప్రత్యేకంగా పరిశీలించడం జరిగింది.

## రాగో నవల - ఇతివృత్తం :

నవల రచయిత సాధన. గోండుల సంస్కృతి సంప్రదాయలలో గిరిజన స్త్రీపడే అవస్థలు,ఉద్యమ పోరాటంలో గిరిజనుల బతుకు చిత్రణ చిత్రించిది ఈ నవల. రాగో యుక్త వయస్కురాలైన (మాడియా) గోండు యువతి. రాగో తల్లిదండ్రులు తన మేనమామ కొడుకు 'సంఘె'తో పెళ్ళికి ఒప్పుకుంటారు. కాని రాగోకి ఆ పెండ్లి అంటే ఇష్టం లేదు. అదే ఊరిలో 'నాన్సు' అనే వ్యక్తిని ప్రేమిస్తుంటుంది. నాన్సుకి అప్పటికే పెండ్లి అవుతుంది. కాని పిల్లలు పుట్టరు. అందువల్ల రాగోను మరో పెండ్లి చేసుకోవాలనుకుంటాడు. తన మేనమామ కొడుకుతో నిర్ణయించిన పెండ్లి ముహూర్తం రోజు వస్తుంది. అదే రోజు రాగో నాన్సు ఇల్లు చేరుతుంది. దానితో రాగోను చుట్టు ప్రక్కల, పొలం కాడా మొదలైన ప్రాంతాల్లో వెతుకుతుంటారు. అయినా ఎక్కడ కనిపించదు. చివరికి రాగో తండ్రి దల్సు 'గూడెంలో చూద్దాం లేవండి' అంటాడు. దానితో గుడెం పెద్దలు

BHAVAVEENA
Vol. 16, Issue. 9(1), September - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253


అందరు సరేనని ఇండ్లు వెతకడం ప్రారంభిస్తారు. నాన్సు ఇల్లును చూడకుండా తప్పించాలని రాగో వాళ్ల బాబాయి ప్రయత్నిస్తాడు. ఎందుకంటే రాగో నాన్సును ప్రేమిస్తున్నది, ఇప్పుడు నాన్సు ఇంట్లో ఉన్న విషయం అతడికి మాత్రమే తెలుసు. తనది కూడా ప్రేమ వివాహమే. చివరికి నాన్సు ఇంట్లో దొరుకుతుంది. తండ్రి రాగోను కూతురు అనే భావన మరిచిపోయి విపరీతంగా కొడతాడు. మళ్ళీ పెండ్లి ఏర్పాటులో ఉంటారు. మళ్ళీ ఎలా తప్పించుకోవాలని రాగో ఆలోచిస్తుంటుంది. అమ్మకు ఏదో చెప్పి పారి పోతుంది.

బయటికి వెళ్ళిన కూతురు మళ్ళీ వస్తుందనుకున్న తల్లి ఎంతకు రాకపోయేసరికి తల్లడిల్లపోతుంది. మళ్ళీ వెతుకుతారు. కాని రాగో ఈ సారి గూడెం వదలి పారి పోతుంది. రోడ్డు మీదనుంచి లారీలు, మోటర్ సైకిళ్ళు మొదలైనవి పోతుంటాయి. అవి ఎక్కుదామంటే తన చిన్నప్పుడు జరిగిన సంఘటనలు గుర్తుకువస్తాయి. దసరా పండుగ నాడు గోండులు ఊరు ఊరంతా మహారాజ్ గడికి వెళ్ళి రెండు మూడు రోజులు ఉండివస్తుంటారు. పండుగ ఉత్సావాల్లో పాల్గోంటారు. ఆ ఉత్సావాల్లో పట్వారీలు, జగిర్దార్లు తాగినమైకంలో అందమైన గోండు స్త్రీలను పాడుచేయడం జరుగుతుంటుంది. అవి అన్ని రాగో చూస్తుంది. అందువల్ల లారీ డ్రైవర్లను, క్లీనర్లను కూడా ఇటువంటి ఆలోచనలు కల్గినవారేనని అనుకుం టుంది.

అలా వెళ్ళుతుంటే చిన్ననాటి స్నేహితురాలు 'మైని' గుర్తుకు వస్తుంది. దారిలోనే మైని వాళ్ళ ఇల్లుంటుంది. కలిసిపోదామని అనుకుని వెళ్ళుతుంది. కాని రకరకాలైన ప్రశ్నలు, అనుమాలతో మైని వాళ్ళింట్లో అడుగు పెడుతుంది. రాగోని చూడగానే మైని అమాంతంగా మీద పడుతుంది. ఇద్దరు కొంతసేపు పూర్వ జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుంటారు. అలా కొన్ని రోజులు రాగో మైని దగ్గర ఉంటుంది. రోజులు గడిచిపోతుంటాయి. రాగో మనసు ఓ పట్టాన నిలవడం లేదు. ఎక్కడికి వెళ్ళిన ఒకపూట, అరపూట వుండాల్సి వస్తుంది. అక్కడి వారంత విషయం తెలుసుకొని 'కేర్థి' (భర్తను వదలి మరో సంబంధం వెతుక్కునే ఆడది) అంటూ అదోరకంగా చూస్తుంటారు. కేర్థి ముద్ర క్రమంగా పెరిగిపోతుంటే రాగో భరించలేక అక్కడ నుండి అడవుల్లోకి వెళ్ళిపోతుంది. అలా అడవుల్లో తిరుగుతున్నప్పుడు ఒకరోజు బాగా ఆకలై ఎదురుగా కనబడ్డ పోలంలోకి వెళ్తోంది. బోర్లేసి ఉన్న వెదరు గంప గంజులో నుండి నాలుగు ముద్దలు నోట్లో వేసుకుం టుంది. ఇంతలో బయట నుండి ఎవరో వస్తున్న శబ్దం వినబడుతోంది. నిమిషంలో అక్కడి నుండి బయటపడి అడవిల్లోకి పారిపోతుంది. ఆ వచ్చినవారిని రాగో చూడ లేదు. కాని వచ్చిన వారు రాగో మేనమామ కొడుకు. పెండ్లి కొడుకు రాగోని చూస్తాడు. వెంటనే ఇంటికి కబురు పంపిస్తాడు. రెండు గ్రూపులుగా విడవబడి వెతకు తుంటారు. రాగోకి వాగుని చూడగానే స్నానం గుర్తుకు వస్తుంది. అప్పటికే నెలసరి అయి నాలుగు రోజులవు తుంటుంది. రాగో స్నానం చేస్తుంటే 'సంఘె' వచ్చి పట్టు కుంటాడు. ఈ సారి పెండ్లి మేనమామ ఇంటి దగ్గర జరపలనుకుంటారు. కాని రాగో మాత్రం ఈ పెండ్లి నాకు ఇష్టం లేదని అంటుంది. పెండ్లి కొడుకు మాత్రం రాగో నా భార్య కాబోతుందని సంతోషంగా ఉంటాడు. రాగో మాత్రం అవేమి పట్టనంటు ఉంటుంది. తెలివిగా రాగో అక్కడ నుండి తప్పించుకొని మళ్ళీ అడవుల్లోకి పారి పోతుంది.

అడవిలో నడిచే ఓపికలేక ఓ చెట్టు కింద రాగో నిద్రపోతుంటుంది. హఠాత్తుగా ఓ పెద్ద బడ్డరాయి మీద పడ్డట్టు శబ్దం వినిపించే సరికి మెళుకువ వస్తుంది. చూస్తే కొంతమంది తన ముందు నుండి పరుగెత్తుకుంటూ పోతుంటారు. రాగో కూడా తనకు తెలియకుండానే వాళ్ళ వెంటపోతుంది. వెనుక మాత్రం పోలీసుల అరుపులు వినబడుతునే ఉంటాయి. తెల్లరేసరికీ ఒకరి ముఖం ఒకరు చూసుకుంటారు. కొత్త ముఖం కనబడగానే వెనకవచ్చే స్త్రీలు గతుక్కుమంటారు. రాగో కూడా వారిని భయంగానే చూస్తోంది. అంత కొత్తే అయినా మాడియా అక్కలే గదా అనే ధైర్యం మనసులో ఉంటుంది. దాదా

(పెద్ద) రాగోను ఎవరు నువ్వని అడుగుతాడు. రాగో ఏమి మట్లాడదు. ఆ గుంపులో నుండే 'కేర్దే బహ' అంటారెవరో. అందరు నవ్వుకుంటారు. పరిస్థితి అర్థం చేసుకున్న దాదా నడవండని చెప్పగానే అందరు ముందుకు నడుస్తారు. రాగో కూడా వాళ్ళతో వెళ్తోంది. ఆ నడకలో ఒక స్త్రీ రాగో దగ్గరికి వచ్చి అడుగుతుంది. రాగో జరిగిన విషయానంతా చెప్పేస్తుంది.అక్కడున్న వారందరి చేతిలో ఏదో రకమైన ఆయుదం ఉంటుంది. రాగోకి ఏమి అర్థమవదు. తెలుసు కోవాలనే ఆశతో ప్రక్కనున్న 'రూపి'ని అడిగి తెలుసు కుంటుంది. పోలీసుల నిర్భందం ఎక్కువైతుందని, జైల్లో పడ్డ దాదాలను విడిపించుకోవాలని, అందరు కలిసి జిల్లా బంద్ చేయాలని అనుకుంటారు.

కొంతసేపటికి ఎవరిదారినే వారు వెళ్ళిపోతారు. రూపి మాత్రం రాగోను తోడుగా తమ ఇంటికి తీసుకెళ్తుంది. రాగో కొన్ని రోజుల పాటు రూపి ఇంట్లో ఉంటుంది. రూపితో ఉండడం వల్ల రాగోకి జీవితం పై బతకాలనే ఆశ కల్గుతోంది. అప్పుడప్పుడు ఊళ్ళో సిర్కాల్ దాదాలు వస్తుంటారు. రాగో రూపి సహాయంతో వాళ్ళను కలుసు కుంటుంది. వారం రోజుల పాటు రాగో వాళ్ళతోనే ఉం టుంది. ఊరురు తిరిగి పాటలు పాడుకుంటూ, పోస్టర్లు వేస్తారు. దానితో రాగోలో చైతన్యం వస్తోంది.

రాగో రూపి ఇంటికి వచ్చి రెండునెలలవుతోంది. ఆ గూడెంలో ఎవరి నోట విన్న 'అన్నలు' 'దాదాలు' అనే పేర్లు వినబడుతుంటాయి. అందువల్ల రాగో వాళ్ళను చూడాలనుకుంటుంది. ఒకరోజు గూడెంలోకి దళం వస్తుంది. రూపి సహాయంతో రాగోకి దళం పరిచయం అవుతోంది. అలా కొన్ని రోజుల తరువాత రాగో కూడా దళంతో పాటు వెళ్ళడానికి సిద్దమవుతుంది. రాగోకి ఎవరు లేకపోవడం వల్ల దళంలోకి తీసుకుంటారు. నాలుగు రోజుల తర్వాత దళకమాండర్ 'రుషి' ఎలా వుంది అయిదు రోజుల అనుభవం అని అడుగుతాడు. దళంలో ఉం డగలవానని అడుగుతాడు. మరో డిప్యూటీ దళకమాండర్ 'గిరిజ' కూడా అడుగుతుంది. రాగో పర్వలేదని చెప్తోంది. కొన్ని రోజుల తర్వాత రాగోకి డ్రేస్, తుపాకి ఇస్తారు. రాగో పేరును 'జైని'గా మారుస్తారు.

జైని దళంలోని అన్ని విషయాలు తొందర్లోనే నేర్చు కుంటుంది. మంచి పేరు సంపాదించుకుంటుంది. గోండు గూడాలకు వెళ్ళి సమస్యల తెలుసుకొని వాటిని ఎలా పరిష్కారించుకొవాలని చెప్తూంటారు. జైని మాత్రం తాను పడ్డ జీవితంలో నుండి సమస్యలను అర్థం చేసు కుంటుంది. ఒకరోజు సెంట్రీ డ్యూటీ చేస్తుండగా చక చక్యంగా శత్రువులను ఎదిరించి విజయం సాధిస్తుంది. ఆ సంఘటనతో మరింత పేరు వస్తుంది.

ఊర్లలో పోలీసుల మోహరింపు ఎక్కువ అవుతుం టుంది. గిరిజన గూడెంలో వివిధ సంఘాలను పెట్టాలను కుంటారు. ముఖ్యంగా మహిళా సంఘాలు. సంఘాలు పెట్టడానికి మాడియా స్త్రీలు కూడా ఒప్పుకుంటారు. వివిధ సమస్యల గురించి 'జైని' కళ్ళకు కట్టినట్లు చెప్తోంది. అలా చెప్తూంటే అందరు బాల్యం నుండి ఇప్పటి వరకు పడ్డ బాధలు అన్ని గుర్తుకువస్తాయి. వెంటనే 'గిరిజ' లేచి జైని చెప్తోంది నిజమా! కాదా! అని అడుగుతోంది. అక్కడ గిరిజన మహిళలందరు ఇంగో అంటారు. 'ఇంగో'అంటే అవునని అర్థం. అలా కొన్ని రోజుల్లో మాడియా స్త్రీలు సమస్యలు నుండి భయటపడ్తారు.

ఒక రోజు గూడెంకు పాండు అనే వ్యక్తి వచ్చి మన మందరం ఏకం కావాలి. మన సొమ్ములతో షావుకార్లు ఎంతో బాగుపడ్డారని చెప్పి అందరం కలిసి షావుకార్ల పై దాడి చేయాలని చెప్తాడు. అలాగే దాడి చేస్తారు. కావలిసిన వస్తువులు, ధాన్యం తెచ్చుకుంటారు. అందరు కలిసి సమానంగా పంచుకుంటారు. ఆ సందర్భంలో పాండు దల్సుతో రాగో గురించి చెప్తాడు. ఇంకా ఏమైనా చెప్తాడేమో నని రాగో తండ్రి, బాబాయి ఎంతో ఆశతో పాండుకెళ్ళి చూస్తారు. కాని ఏమి చెప్పడు.

దళం కూడా రెండు జట్లుగా విడిపోయి కొన్ని రోజుల తర్వాత కలుసుకోవాలని నిర్ణయించుకుంటుంది. ఒకటి మహిళా దళంగా, మరొకటి పురుషుల దళంగా విడి పోతారు. మహిళా దళంకు 'గిరిజ' కమాండర్గా ఉం టుంది. గ్రామాల్లోకి వెళ్ళి ప్రజలను చైతన్యవంతులను చేయడానికి ప్రయత్నిస్తారు. ఆ సందర్భంలో 'జైని' సొంత

గ్రామానికి వెళ్తుంది. అందరు సంతోషిస్తారు. సంప్ర దాయల ముసుగులో విపరితంగా నష్టపోతున్నారని, మూఢనమ్మకాలు వదిలివేయాలని ఊరురా చెప్పి మళ్ళీ దళం ఒకచోట కలుసుకుంటుంది.

రెండు జట్లు కలిసిన తర్వాత భవిష్యత్ ప్రణాళికను నిర్ణయిస్తారు. దళంలో వినోద్‌తో పాటు మరో ఇద్దరు పై దళం నుండి వస్తారు. వివిధ అంశాలు మాట్లాకుంటారు. ఆయుదాల కోసం శత్రువుల పై దాడి చేస్తారు. దొరికిన ఆయుదాలు తీసుకొని నినాదాలు ఇస్తూ అడవుల్లోకి వెళ్తారు. రుషి అందర్నీ సమావేశ పరిచి మన నాయకుడు మీతో మాట్లాడతాడని చెప్పి రుషి తప్పుకుంటాడు. వినోద్ అందరికి 'లాల్‌సలాం' చెప్పి ప్రారంభిస్తాడు. 'రుషి'కి పై దళానికి కమాండర్‌గా నిర్ణయించడం జరిగింది. కాబట్టి మీలో ఒకర్ని దళ కమాండర్‌గా ఎన్నుకోవాలి. మీరే ఆ పేరు చెప్పండని చెప్తాడు. అందరు 'గాండో' మా దళ కమాండర్ అని చెప్తారు. డిప్యూటీ 'గిరిజక్కా' అని అంటారు. పై దళానికి వినోద్ కమాండర్‌గా, జైని డిప్యూటీగా దళ సభ్యత్వాన్ని ఆమోదించడంతో నవల ముగుస్తుంది.

## రాగో నవల - స్త్రీ :

సమాజంలోనూ, కుటుంబంలోనూ స్త్రీల అణిచివేతను ఖండిస్తూ, స్త్రీలు తమ సెక్స్‌వల్ల తక్కువగా చూడబడ టాన్ని నిరసిస్తూ, స్త్రీవిముక్తి కోసం అములు పరచ బడుతున్న విధానాన్ని రూపమాపడానికి స్త్రీ, పురుషులు చేసే వినూత్న కార్యక్రమమే స్త్రీవాద. స్త్రీవాదంలో మూడు ప్రధానమైన ధోరణులు కనిపిస్తాయి. అవి లిబరల్ ఫెమినిజమ్, రాడికల్ ఫెమినిజమ్, సోషలిస్టు ఫెమినిజం. ఈ మూడు ప్రధాన దోరణుల్లో స్త్రీవాద సాహిత్యం పరిశీలించ బడుతుంది.

రాగో నవలలో ప్రధాన పాత్ర రాగో. రాగో గోండు స్త్రీ. రచయిత ఈ నవలలో రాగో అనే టైటిల్ పేరుతోనే నవల రాయడానికిని, ఇతివృత్తానికి సంబంధం లేకపోలేదు. పరిశోధనాత్మకంగా ఆలోచిస్తే గోండు భాషలో రాగో అంటే రామచిలుక. పంజరంలో చిలుక అని కూడా చెప్పవచ్చు. పంజరంలో ఉన్న రామచిలు స్వేచ్ఛ కోసం ఎప్పుడూ ఎదురుచూస్తూంటుంది. అలాగే ఈ నవలలో రాగో అనే మాడియా స్త్రీ కూడా స్వేచ్ఛకోసం చూసీచూసి చివరికి తానే ధైర్యం తెచ్చుకొని జనజీవన స్రవంతిలోకి వెళ్ళి పోతుంది. అందుకే రచయిత రాగో పాత్రకు రామచిలుకనే అర్థంలో వాడడం ఉన్న విశేషమది.

గిరిజన సమాజంలో స్త్రీకి స్వేచ్ఛ కరువుతుంది. ఎందు కంటే గిరిజనులు ఎక్కువగా మూఢనమ్మకాలకు ఆధారణ ఇవ్వడం వల్ల ఇటువంటి పరిస్థితులకు గురౌతుంటరని చెప్పడంలో ఎటువంటి సందేహంలేదు.అదే విధంగా గిరిజన సమాజంలో స్త్రీకి ఎదురవుతున్న పరిస్థితులను ఒకసారిగా అవలోకనం చేస్తే మొదట ఎదురైయే సంఘ టన విద్యలేకపోవడం. గిరిజనులు అడవుల్లోనే జీవించడం వల్ల విద్యకు అంతగా ఆసక్తి చూపరు. చదువుకోవాలనే ఆసకి చూపినా కేవలం పురుషులకు మాత్రమే విద్య అందుబాటులో ఉంటుంది. గిరిజనుల్లో స్త్రీ విద్యను నిరాకరించడంలో కొన్ని కారణాలు కనిపిస్తుంటాయి. వాటిని పరిశీలిస్తే చదువుకుంటే కూలీకి వెళ్ళదేవరని, పైగా స్త్రీలు చేతికింద వుంటే అనేక పనుల్లో సహాయపడ్తారని కుటుంబం భావించుకుంటుంది. మరొక కారణాన్ని పరిశీ లిస్తే స్త్రీలు చదువుకుంటే చదువుకున్న వ్యక్తికిచ్చి పెళ్ళి చేయాల్సింటుంది. అంత వరకట్న ఇవ్వలేమని ఉద్దేశంతో స్త్రీలకి మధ్యలోనే చదువునిలిపేస్తారు. అందుకే గిరిజన సమాజంలో వరకట్నానికి ఆశపడో లేదా, ఓలికి ఆశపడో గిరిజన స్త్రీలు బాల్యవివాహానికి గురువుతున్నారు. అందుకే రాగో నవలలో రాగోకి ఇష్టంలేని పెళ్ళి చేయదలిచినదల్సు (రాగో తండ్రి)కి రాగో తగిన బుద్ధి చెప్తోంది.

గిరిజనుల్లో స్త్రీల అభిప్రాయాలకు అంతగా ఆధరణ లభించదని ఈ నవలలో రాగో పాత్ర ద్వారా తెలుస్తోంది. రాగో నవలలో రాగో ఎదుర్కొన్న ఇబ్బందులను ఒక్కొ క్కటిగా పరిశీలించినట్లయితే. రాగో నవలకు మూల కారణం మాడియా కులంలో ఆచరిస్తున్న లామడే (ఇల్లరికం). రాగో తండ్రి దల్సు రాగో కోసం సంఘెని లామడేగా పెట్టుకుంటాడు. కానీ అతడంటే రాగోకు

ఇష్టముండదు.ఇంతకు ముందు చెప్పుకున్నట్లు గిరిజన స్త్రీల మాటకు చెల్లుబాటు ఉండదని. పితృసామ్య వ్యవస్థలో స్త్రీ పడే బాధల గురించి ఎన్నో పరిశోధనలు జరిగాయి. గిరిజనుల్లో కూడా పితృసామ్య వ్యవస్థలో స్త్రీలు పడే బాధలకు నిదర్శనంగా రాగో కనిపిస్తుంది.

## స్త్రీ హృదయం :

ఈ నవలల్లో రాగో వేసుకున్న ప్రశ్నలు గిరిజన స్త్రీకే కాకుండా, సమస్త లోక స్త్రీలకందరికి సంబంధించిన సమస్యలుగా పరిగణించాల్సిన అవసరం ఉంది.నాగరికత సమాజంలో ఉండే స్త్రీలకి, గిరిజన సమాజంలో ఉండే స్త్రీలకి మధ్య వారధిగా రాగో చిత్రింపబడింది. అందుకే స్త్రీకి కూడా హృదయం ఉంటుందని గమనించాలనేది రాగో బాధ. నవల ప్రారంభంలో రాగో తనకు ఇష్టంలేని పెళ్ళి ఏలా చేసుకోవాలనే ధోరణిని వ్యక్తం చేస్తుంది. కానీ దానిని గిరిజన సమాజం పట్టించుకోదు. స్త్రీలకు తమ శరీరాల మీద, జీవితాల మీద అధికారం లేకుండా చేసి, ఆ అధికారాన్ని చెలాయించే సంస్థలుగా కుటుంబాన్ని, మతాన్ని, రాజ్యాన్ని రూపొందించిన పితృస్వామిక సామాజిక వ్యవస్థ ఈ నవలలో ఒక దశలో కనిపిస్తుంది. అందుకే రాగోకు ఇష్టలేకున్న చేయాలనుకున్న రాగో తండ్రి పితృసామ్యక అధిపత్యాన్ని ప్రదర్శించాడు. బహుశా గుడిపాటి వెంకటచలం స్త్రీ మనస్సుతో సంబంధం లేకుండా మానవ సమాజం పనులు చేసుకుంటూపోతుందని ఉద్దేశంతో "స్త్రీకి కూడా శరీరం ఉంది. దానికి వ్యాయామం ఇవ్వాలి. ఆమెకు మెదడువుంది. దానికి జ్ఞానం ఇవ్వాలి. ఆమెకు హృదయం ఉంది. దానికి అనుభం ఇవ్వాల"ని అంటాడు. ఏ కోణాంలోన్నైనా ఈది పాటించబడటంలేదు. ఒకవేళ అలా పాటించబడినట్లయితే రాగో పరిస్థితి మరోలాగా ఉండేది. కాబట్టి ఈ సమాజంలో నైనా స్త్రీకి ఒక హృదయం ఉంటుందని ఎప్పుడో చెప్పబడింది. ఈ నవలల్లో ఉన్న రాగోకూడా ఒక హృదయం ఉంటుందని, కేవలం గిరిజన స్త్రీ అయినంతా మాత్రనా ఎటువంటి పరిజ్ఞానం లేకుండా పోదని అంశాన్ని గిరిజన సమాజం కూడా ఆలోచించాలి. తమ పిల్లలే కాదా తామ గుప్పింట్లోనే పెట్టుకునే పాత వ్యవస్థపోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సైమన్ ది బోవియర్ "One is not born, but rather becomes a woman" (simone Beauvoir, second Sex. 1955.page:301) పుట్టుకతోనే ఎవరూ ఆడ వాళ్ళుకారు, పుట్టిన తరువాత ఆడవాళ్ళుగా తయారవు తారని వివరించింది. మాడియా మహిళ తరతరాలుగా అనుభవిస్తున్న ఈ చిత్రహింసలు తెల్లారేదెపుడు అనేది ఆనాటికి రాగోకు అర్థం కాని, పరిష్కారం లేని ప్రశ్నగానే మిగిలిపోయింది. రాగోకు హితోపదేశాలు, ఉచిత సలహాలు ఇచ్చేవారికి ఏం తక్కువ లేదు. ఏ వయసుకు ఆ ముచ్చట ఉండాలని కొందరు మొగం పైనే అంటుంటే, ఎక్కడో దగ్గర జోడైతే సరిపోతుందని మరి కొందరు ఊరికే ఊదరగొడుతున్నారు. పుట్టింటి మర్యాదలు, తల్లి తరుపు సంబంధాలు నిలబెట్టడానికి పుటుల్ వారికే పోతే మంచిదని అంటారు కొందరు సాంప్రదాయక పెద్దలు. వీరెవరికి రాగో మనసు తెలియదు. రాగోకు ఒక మనసుంటుందని సంగతి వారు పట్టించుకోరు.కాబట్టి అటువంటి అంశాలను రచయిత స్త్రీ పాత్ర చేత చెప్పించడం వల్ల వాస్తవ అంశాలు తెలిసివచ్చాయి.

## గిరిజన ఆచారం - స్త్రీ :

గిరిజన ప్రాంతాల్లో ఆచారాల ప్రకారం స్త్రీలకు కొన్ని సమస్యలు వచ్చి చేరుతుంటాయి. వాటి వల్ల కూడా గిరిజన స్త్రీ ఎంతో వేదనను పొందల్సిన అవసరం ఉంటుంది. పండుగల అప్పుడు పాటించే ఆచారాలు వేరు. మాములుగా పాటించే ఆచారాలు వేరు. ఈ నవలలో "పొద్దస్తమానం పనిచేసిన ఆడది నడుం లాగుతుంటే, మంచంపై నడుంవాలుద్దామంటే కూడ పోలో (పనికి రాదు) అంటారు. రివాజులు అమలుచేసే పెద్దలు పెళ్ళయిందంటే అక్కడ నేలమీద దొర్లాల్సిందే తప్ప మంచం మీద కూచోనైనా కూచోకూడదు." (రాగో.పుట:69) అదే విధంగా "అవుతలున్న (బహిష్టు) ఆడదానికి ఐదు రోజులు ముట్టడు. అది తప్పిపోయి కూడ మగాళ్ళకంట్ల

పడొద్దు. దాంట్లో పూజారి కంట్లబడితే దండుగ తప్పదు. ఏం చేసినా, ఏం తప్పినా 'దండుగ' అని బెదిరిస్తరు ఈ పెద్దలు"(రాగో.పుట:70) గోండుకులంలో స్త్రీలకు బహిష్టు సమస్య పెద్దగుదిబడ్డలాగా మారింది. ఎందుకంటే ఐదు రోజులు ఎవరికి కనబడకుండా, ఎవరిని ముట్టు కోకుండా అంటరాని వ్యవస్థను గిరిజనుల్లో తామలో తామే ఆహ్వా నించుకుంటున్నారనిపిస్తుంది. దీని మీద గోపి భాగ్యలక్ష్మి రాసిన 'జంగుబాయి' కథ అద్భుతంగా చిత్రించింది. వర్షలుపడినా, విపరీతమైనా ఎండలు కొట్టినా ఆ స్త్రీకి గూడెంకు దూరంగా, తన కుటుంబానికి దూరంగా ఐదు రోజులు ఉండల్సిన పరిస్థితి ఈ గోండు సంప్రదాయంలో ఉంది.కానీ నేడు ఈ స్థితి అంతగా లేదు.ఎక్కడో మారు మూల ప్రాంతాల్లో తప్ప మాములుగా ఎక్కడ కనిపించదు. అంటే ఈ విధానం ద్వారా గోండు స్త్రీ పడుతున్న బాధల ఏవరకి అవగతం కాదు. అందుకే ప్రముఖ బ్రిటన్ రచ యిత 'మంచి జీవితం జీవించడం ఎంత కష్టమో, మంచి జీవిత చరిత్ర రాయడం కూడా అంతే కష్టం' మన్న మాటలు గుర్తుకురాక మానదు. తన బాధను తాను వ్యక్త చేస్తే అందులో వాస్తవికత దాగి ఉంది. తన బాధను ప్రక్కనున్నవాడు వ్యక్తం చేసే దానిలో సానుభూతి ఉంది. గిరిజన స్త్రీల విషయంలో గిరిజన సమాజం, గిరిజనేతర సమాజం ఆచరిస్తున్న విధానం ఈ విధంగా ఉంది. దాన్ని ఈ నవల రచయిత వెలకితెచ్చాడ

## గిరిజన స్త్రీ- ముడిసరుకా? :

ప్రాచీన కాలం కంటే ఆధునిక కాలంలో స్త్రీలకు అనేక సమస్యలు వస్తున్నాయి. దానికి మీడియే సాక్ష్యం. ప్రతి రోజు న్యూస్‌లో ఏదో ఒక రకంగా గిరిజనేతరుల చేతిలోనో లేదా, అమాయక గిరిజనులో చేతిలోనే గిరిజన స్త్రీ మోస పోతున్న సంఘటనలు కనిపిస్తాయి. సామూహిక దాడులు, కక్ష్యదాడుల రూపంలో గిరిజన స్త్రీ బలవ్వల్సిదే. ఈ నవలలో "లామడే పెట్టుకోవడం రివాజేగదా. భయపడో, ఇష్టపడో పోరి 'ఇంగో' అన్నాకనే లామడే పెట్టుకున్నాను అంటాడు బూదుర్ తప్పె. చేతికెదిగిన కొడుకు ల్లేక లామడే పెట్టుకోక నేనేం గావాలంటడు? జీవపారె ఇచ్చి ముత్తి(భార్య)ని తెచ్చుకోలేక కదా లామడే ఉన్నాను. ముద్దుకు నిండేదాక గొడ్డుచాకిరి చేసినాక ఆ పిల్ల రానంటే నా గతేం కావాలంటడు లామడే. తండ్రేమో పనికెళ్ళ దీసుకుంటాడు. లామడే తన సుఖం తాను చూసు కుంటాడు. నేను మాత్రం బతికినన్నాళ్ళు ఇష్టం లేనివాడితో కాపురం చేయాలి. ఇదేం న్యాయం. నేను చచ్చినా చేయ నంటుంది బూది. తన్ని, గుద్ది కాపురం చేయించే అధి కారం మీకుంది కాబట్టి నేను కాకపోతే నా చెల్లితో బల వంతగా కాపురం చేయిస్తానంటరు. మేమేం గొడ్లమా అన్నదే బూది బాధ."(రాగో.పుట:130)

కాబట్టి ఏ విషయంలోనైనా గిరిజన స్త్రీ ఒక్కంతా చిన్నచూపుగా చూడబడుతుందని ఈ నవల నిరూపిస్తుంది. అందుకే ఆకాశంలో సగం అన్నారు మన పెద్దలు. ఈ విధానం గిరిజన సమాజంలో ఇంకా బలంగా పుంజు కొలేదు. గిరిజనులు కూడా మారాలని, తమ ఆచారాల్లో మార్పులు తెచ్చుకోవాలని, లేకపోతే ఆ ఆచారాలను విడ వల్సిన అవసరం ఉంది. స్త్రీని కేవలం అంగడి వస్తువు గానో, లేక ముడిసరుకుగానో చూడాల్సాన అవసరం లేదు. స్త్రీ కూడా మనలాంటి మనిషేనన్న భావన కల్గాలి.

## గిరిజన స్త్రీ - జనజీవన స్రవంతి :

ఈ నవలలో రోగో తనకు ఇష్టలేని పెండ్లిళ్ల చేయడా నికి తన తల్లిదండ్రులు ప్రయత్నించినప్పుడు వెంటనే పారి పోయి, తన ఇష్టానికి స్వేచ్ఛ లేనప్పుడు గిరిజన ప్రాంతాల్లో ఉండడం వ్యర్థమని భావించి జనజీవన స్రవంతిలోకి కలిసిపోవడాన్ని రచయిత రాగోచేత "మా మాడియాల్లో ఇష్టంలేని పెళ్ళి కట్టబెట్టి, మేం వెళ్ళం అంటే తన్నులు గుద్దులు చేసి బాధలు పెడుతున్నారు. దూరంగా పారి పోయి కూలిజేసుక బతుకుతుంంటే 'కేర్దే కేర్దే' అంటూ ప్రతి వూర్లో వెంటబడతారు. అలా మొండిగ బ్రతికేకంటే అన్నల్లో చేరి మంచిగా పనిచేస్తే బాగుంటుందని వచ్చిన" (రాగో.పుట:45) చెప్పించాడు. నిజానికి ఒక వ్యవస్థల్లో తిరుగుబాటు అనేది నిరంతరంగా రాదు. సమస్య అనేది బలంగా ఉంటేనే వస్తుంది. ఇక్కడ రాగో విషయంలో కూడా అదే జరింగిది. ఇంటి నుండి బతుకుదెరువు కోసం

ఎక్కడైనా బతుకుదామంటే గోండు ఆచారంలో 'కేర్దే కేర్దే' అనే మాట వినిపిస్తుంది. దీనర్థం ఏమంటే భర్తను వదిలేసి మరో వాడ్ని వెతుకుతున్న స్త్రీ అని అర్థం. ఆ స్త్రీకి వివాహం అయినా, అవ్వకపోయినా ఇటువంటి ఇబ్బందుల గోండు స్త్రీలకు ఎదురౌతుంటాయని రచయిత రాగో ద్వారా చిత్రిస్తున్నాడు. రాగో ఇంటి నుండి పారిపోయి వచ్చిన తరువాత ప్రతి అడుగడుగ ఇలాంటి పరిస్థితి ఎదురైంది. అందుకే ఆ బాధను భరించలేకే అన్నల్లో కలిసి పోయింది.రాగో జనజీవన స్రవంతిల్లోకి వచ్చిన తరువాత 'జైని'గా పేరు మార్చుకోని గోండు కులంలో ఆచారించ బడుతున్న ఆనాదికాల సంప్రదాయాలను నిర్మూలించ డానికి ప్రయత్నించింది. ఆ ప్రయత్నంలోనే గోండు స్త్రీలకు అనేక విద్యలు నేర్పింది. మహిళా సంఘలను పెట్టించింది. రాగో ద్వారా గోండు స్త్రీలలో కొంతమేరకైనా చైతన్యం వచ్చిందని చెప్పవచ్చు. స్త్రీ కేవలం వంటింటికే పరిమితమై పోదని నిరూపించింది. ఎక్కడైన స్త్రీకి అవకాశం ఇస్తే పురుషులతో సమానంగా ముందుకు నడవగలదని చెప్పడంలో రాగో జైనిగా మారి డిప్యూటీ కమాండర్‌గా తక్కువ కాలంలో ఎదగడమే దానికి నిదర్శనం.

### ముగింపు :

గిరిజన సమాజంలో రాగో నవల ద్వారా పాటింపబడు తున్నా విధానాలను రచయిత చక్కగా విపులీకరించారు. అటువంటి విధానం కొనసాగడానికి కారణాలు లేక పోలేదు. గిరిజనుల్లో ప్రధానంగా నిరక్షరాస్యత వల్ల వాస్తవ అంశాలను తెలుసుకోలేకపోతున్నారు. గుడ్డిగా నమ్మడం అనేది గిరిజనుల్లో పాటించబడుతున్న ఒక విధానం. కొంత చదువుకున్నా వాడైనా ఆ సమాజంలో ఉండే ఆచారాలను తప్పనిసరిగా పాటింస్తుంటాడు. ఆచారం పాటించడం మంచిది. అది తనకు, తన సమాజానికి, ఇతురులకు ఎటువంటి ఆటకం లేకుండా పాటించబడితే ప్రతివాడు దాన్ని ప్రోత్సాహిస్తాడు. మొదటికే సమస్యగా తయారైతే ఎవరు దానిని ఆదరించలేరు. ఈ సమస్య గిరిజనుల్లో ప్రబలంగా రూఢీ అయ్యింది. దీన్ని నుండి బయటపడాల్సి ఉంది. గిరిజన స్త్రీల్లో కూడా మార్పు రావాల్సిన అవసరం ఉంది. చదువుకోడానికి ఆసక్తి చూపాలి. అన్ని విషయంలో ముందుకు నడవాలి. అప్పుడే కాదా గాంధీజీ కలలు గన్నా ఆర్ధరాత్రి స్వాతంత్ర్యం వచ్చినట్టు! లేకపోతే ప్రారంభంల్లోనే ఉన్నట్టుగా చూడాలి. రాగో నవలల్లో గోండు ఆచారాలతో రచయిత ఈ నవలను రాయడం జరిగింది. ఈ పత్రంలో గిరిజన స్త్రీ అని పేర్కొనడం జరిగింది. అంటే గోండు స్త్రీ అని భావించుకోవాలి. రామచిలుక అడవిలో ఎంత ప్రశంతగా ఉంటుందో స్వయంగా మనం చూడలేక పోయినా, రాగో పాత్ర తన కష్టల కడలినుండి బయట పడ్డక రామచిలుక కంటే ఎక్కువ ఆనందంలో జీవించిదన డానికే రచయిత రాగోగా చిత్రించాడు. స్వేచ్ఛలేని జీవితం వ్యర్థమని నిరూపించింది ఈ నవల. దానికి తోడు రాగో తండ్రి కూడా రాగో చేసిన పనులను సమర్థించి, చివరికి పార్టీ సభ్యత్వంను అంగీకరించాడంటే ఇది దీనితోనే ముగిసిపోలేదు, చక్రంలాగా ఒకరి నుండి మరొకరికి అందుతుందనే భావనలో రాగోను, రాగో పార్టీ సభ్యత్వాన్ని ఆమోదింపడంలో ఒక భవిష్యత్ ప్రణాళిక దాగి ఉందని అర్థమవుతుంది.